31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 30 డిసెంబర్ 2025 పేజీలు : 8

## కొండగట్టుకు జనసేనాని...

- **జనవరి 3న కొండగట్టుకు రాక**
- **శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకొని, పలు అభివృద్ధి పనులకు భూమిపూజలు**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, డిసెంబర్ 29 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జనవరి 3న జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టుకు రానున్నారు. సోమవారం ఆయన పర్యటనకు సంబంధించి వివరాలు వెల్లడయ్యాయి. జనవరి 3న ఉదయం హైద్రాబాద్ లోని బేగంపేట నుండి హెలికాప్టర్లో బయలుదేరి జగిత్యాల జెఎన్టియూ హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.అక్కడి నుండి కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.పూజల అనంతరం టిటిడి నిధుల ద్వారా చేపట్టే పలు అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేయనున్నారు.అనంతరం పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొనున్నారు. ప్రైవేట్ కార్యక్రమాల అనంతరం హైద్రాబాద్కు తిరుగు పయనం కానున్నారు.

## నూతన సంవత్సరం ఆనందంగా మొదలవ్వాలి

- **నిర్లక్ష్యంతో విషాదంగా మారకూడదు**
- **వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదు**
- **జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**
- **జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 29 :** ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా నూతన సంవత్సర వేడుకల సందరరేగా జిల్లా పోలీసు యంత్రాంగం పక్కా కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గానీ, నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదని ఎస్పీ పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.

**పోలీసుల సూచనలు, నిబంధనలు....**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు ప్రజా జీవనానికి భంగం కలిగించే విధంగా ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజేలు నిషేధమని, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతో పాటు జైలు శిక్ష విధించబడుతుందన్నారు. ఇల్లు, ప్రైవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేయాలని, మైనర్లకు మద్యం అమ్మవద్దని, బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ నూతన సంవత్సర వేడుకుల సందరరేగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయిన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి 2లో

### జగిత్యాల నియోజకవర్గ

## సమస్యలను పరిష్కరించాలి


- **అసెంబ్లీలో మాట్లాడిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 29 :** జగిత్యాల నియోజక వర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అసెంబ్లీలో మాట్లాడారు. జగిత్యాల మున్సిపల్ అతి పురాతన మున్సిపాలిటీ అని,యావర్ రోడ్డు ను 60 ఫీట్ల నుండి 100 ఫీట్లకు విస్తరణ చేయటం జరిగిందని, 2021 లో 100 ఫీట్ లకు యావర్ రోడ్డు మాస్టర్ ప్లాన్ చేశారని,సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నారని యావర్ రోడ్డు విస్తరణ అతి త్వరలో చేయాలని ద్వారా కోరారు.జగిత్యాల ఇరిగేషన్ ఎక్కువ ఉన్న ప్రాంతం కమాండ్ ఏరియా ప్రాంతం రైతులకు సాగు నీటి ఇబ్బందులు లేకుండా కాలువల మరమ్మతులు చేపట్టాలని సభలో కోరారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రాతినిధ్యం వహించే ధర్మపురి నియోజకవర్గాలకు సంబంధించి రోళ్లవాగు ప్రాజెక్ట్ అటవీ అనుమతులు రాకపోవడం గేట్ల బిగింపు ఆలస్యం అవుతుందని,సీఎం,ఇరిగేషన్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సభాధ్యక్షుల ద్వారా కోరారు.



## రైతులకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి

- **యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 29 :** జిల్లాలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణరావు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఘోష్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేందర్ మోహన్ లు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్.లత,వ్యవసాయ,ఉద్యాన,సహకార శాఖల అధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత లేదని ప్రజలకు తెలియజేయాలని,రైతులు యూరియా అమ్మకం కేంద్రాల వద్ద క్యూలైన్లు లేకుండా,కేంద్రాల వద్ద టెంట్లు మరియు నీటి వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రత్యేక యాప్ ద్వారా యూరియా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తద్వారా యూరియా కేంద్రాల వద్ద బారులు తీరే అవసరం ఉండదని తెలిపారు.ఉదయం 6 గంటల నుండి యూరియా అమ్మకాలు ప్రారంభించాలని తెలిపారు.రాష్ట్రంలో యూరియా నిల్వలు అధికంగా ఉన్నాయని వదంతులు నమ్మవద్దని ప్రజలకు తెలియజేయాలన్నారు. యూరియా పంపిణీలో సంబంధిత అధికారులు సమన్వయంతో యూరియా పంపిణీ 2లో

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలి

- **జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 29 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 31 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్. లత, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్ఓ మృతికి సంతాపం



**చురకలు ప్రతినిధి,జగిత్యాల,డిసెంబర్ 29 :** జగిత్యాల జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిగా విధులు నిర్వర్తించిన డాక్టర్ ఆకుల శ్రీనివాస్ శనివారం ఆకస్మికంగా మృతి చెందగా సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో డా.శ్రీనివాస్ మృతికి సంతాపంగా మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత,జగిత్యాల,కోరుట్ల,మెట్‌పెల్లి ఆర్డీవోలు మధు సూదన్,జివాకర్ రెడ్డి,శ్రీనివాస్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గాన్ని అభినందించిన జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 29 :** జగిత్యాల పట్టణ టియుడబ్ల్యుజె (ఐజెయు) ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో అధ్యక్షునిగా ఎల్లాల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా శశిధర్ విజయం సాధించగా, సోమవారం నూతన కార్యవర్గ సభ్యులు పట్టణంలోని ఇందిరాభవన్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని మాజీ మంత్రి జీవన్రెడ్డి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్, బద్దెనపల్లి మల్లేశం, శనిగారపు శ్రీనివాస్, కోశాధికారి బోయినపల్లి శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కదార్ల రంజిత్, సంయుక్త కార్యదర్శులు బద్దం నారాయణ రెడ్డి, గంటే మహేస్, కార్యవర్గ సభ్యులు నీరటి గంగాధర్, కల్లెడ హరీష్, ఎల్ల క్రాంతి కుమార్, సామా మహేష్, వాసం రఘు, ఎండి సాబిర్, కట్కూరి సంతోష్, దిండిగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి లైట్లు ఏర్పాటు చేసిన సర్పంచ్



**చురకలు విలేకరి, మల్లాపూర్ డిసెంబర్ 29 :** మండలంలోని రేగుంట గ్రామంలోని పలు వీధుల్లో అలగే వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సర్పంచ్ తిట్ల లహరి, రాజేష్ ఆధ్వర్యంలో వీధి దీపాలు అమర్చారు. అనంతరం తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక నిర్వహించారు. వీధి దీపాల ఏర్పాటుతో రాత్రి వేళల్లో ఇబ్బందులు తొలగడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గణవేని నందిని మల్లేష్, గ్రామ పంచాయతి కార్యదర్శి వినిత, గ్రామస్తులు రాజరెడ్డి, రాజన్న, నరేష్, బషీర్, నర్సు, లక్ష్మి, రాజేషం, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం ఆనందంగా మొదలవ్వాలి

**మొదటి పేజీ తరువాయి...**ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ ఆంక్షలను ఎవరైన అతిక్రమించిన,ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబరక్కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా పోలీస్ శాఖ కు జిల్లా ప్రజల సహకరించాలని కోరారు. 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున ఎస్పీ అశోక్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి

**మొదటి పేజీ తరువాయి...** సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ సాగు చేసే రైతులకు సరిపడా యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. యాసంగి సీజన్ లో సాగు విస్తీర్ణం , రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఎంత మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని ప్రణాళికలు తయారు చేసామని, జిల్లాకు ఇప్పటివరకు అవసరం మేరకు మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వచ్చిందని కలెక్టర్ తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ఏ.ఆర్.ఎస్.కే (వ్యవసాయ రైతు సేవా కేంద్రాలు), డి.సీ.ఎం (జిల్లా కోపెరేటివ్ మా ర్కెటింగ్ సోసైటీస్), ఎఫ్.పి.ఓ(రైతు ఉత్పత్తి దారుల సంస్థలు )లకుఅందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని రైతులు యూరియాను ముందస్తుగా ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా బుక్ చేసుకొని , ప్రశాంతంగా విడతల వారీగా మీకు అవసరమైన యూరియా బస్తాలు పొందవచ్చుని తెలిపారు. ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా కొనసాగించేందుకు జిల్లా యంత్రాగం కూడా తరచుగా జిల్లాకు యూరియా కేటాయింపుల కోసంవ్యవసాయ శాఖా డైరెక్టర్గ దృష్టి కి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో వీడియో కానారేన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, వ్యవసాయ అధికారి భాస్కర్, సహకార అధికారి మనోజ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడీఏ, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

**చురకలు విలేఖరి,జగిత్యాల, డిసెంబర్, 29 :** జగిత్యాలలో గ్రామ పాలన అధికారుల జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు సోమవారం నిర్వహించడం జరిగినది. ఎన్నికల అధికారిగా టిఎన్జిఓ జిల్లా సహధ్యక్షులు ఎం డి. మహమూద్ గారు వ్యవహరించ గా ముఖ్యఅతిథులుగా టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి, ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి. వకీల్ మరియు టిఎన్జిఓ జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. మెట్పల్లి యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్



స్వామి, మనోజ్, తిరుపతి వారి వెంట ఉన్నారు. టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మరియు ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి. వకీల్ మాట్లాడుతూ గ్రామ పాలనాధికారుల సమస్యలన్నీ పరిష్కారమవుతాయని, వారంతా సంఘటితంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పాలన అధికారుల నూతన జిల్లా అధ్యక్షులు గా ఎం. రాకేష్ కుమార్, కార్యదర్శి గా ఎం. రవీందర్, కోశాధికారి గా జగతి, ఉపాధ్యక్షులు గా సుదర్శన్, సుధాకర్, సువర్ణ, ప్రశాంత్, సుజాత, జాయింట్ సెక్రటరీ లు గా శ్రీధర్, రాజశేఖర్, జనార్ధన్, గణేష్, అంజలి, పబ్లిసిటీ సెక్రటరీ లు గా వినోద్, నవీన్, మహేష్, భూమేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరిలు గా నరేష్, సాజిద్, జితేందర్, కార్యవర్గ సభ్యులు గా విజయ్, మల్లేష్, లక్ష్మయ్య, నరేష్, నరేందర్, మల్లేష్, గంగరాజం, సంజయ్ ఎన్నికైనారు.

## వినియోగదారులకు నిరంతర విద్యుత్

**-ఇంటర్ లింకింగ్ వ్యవస్థతో అంతరాయాలకు చెక్**

**-జగిత్యాల ఎన్పీడిసిఎల్ ఎస్ఈ సుదర్శనం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 29 :** వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ నూతన సాంకేతిక మార్పులు చేపడుతోందని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ బి. సుదర్శనం తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, అత్యవసర మరమ్మతులు చేపట్టినప్పుడు విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా ఉండేందుకు 'ఇంటర్ లింక్ లైన్' వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు ఆయన వివరించారు. సాధారణంగా ఏదైనా ఒక సబ్ స్టేషన్ లేదా లైనులో సమస్య ఏర్పడితే ఈ ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ద్వారా ఒక 33/11 కెవి సబ్ స్టేషన్ నుండి మరొక 33/11 కెవి సబ్ స్టేషను, ఒక 33 కెవి లైన్ నుండి మరొక 33 కెవి లైన్కు అనుసంధానం ద్వారా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించవచ్చని తెలిపారు. దీనివల్ల ప్రధాన లైనులో సమస్య వచ్చినా, వెంటనే ప్రత్యామ్నాయ లైను ద్వారా వినియోగదారులకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం సులువవుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ఇంటర్ లింకింగ్ వ్యవస్థ వలన విద్యుత్ 52 గంటల అంతరాయ సమయం తగ్గిందన్నారు. జగిత్యాల సర్కిల్ పరిధిలోని 101 33/11 కెవి సబ్ స్టేషన్లలో, 35 33 కెవి లైన్లలో ఈ ఇంటర్ లింకింగ్ వ్యవస్థను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. మిగిలిన 16. సబ్ స్టేషన్లు 8 లైన్ల పనులు పనులకు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. భవిష్యత్తులో వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన నిరంతర విద్యుత్ కు ఇంటర్ లింకింగ్ వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందన్నారు.

## తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గ నియామాకం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ డిసెంబర్ 29 :** శ్రీ తాపాల లక్ష్మీనృసింహాస్వామి ఆలయంలో ఎన్నికల అధికారులు ముస్కు లక్ష్మారెడ్డి, సిరిసిల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ద్వితీయ సంవత్సరం జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శితోపాటు ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యుల నియామాకమయ్యారు. అధ్యక్షునిగా సాక్షి దినపత్రిక విలేఖరి బత్తుల రాకేష్ పోటీలో వియజయ సాధించారు. ప్రధాన కార్యదర్శిగా నమస్తే తెలంగాణ రిపోర్టర్ వేల్పుల రాజు యాదవ్, ఉపాధ్యక్షులుగా ఎండీ రహీమ్(బిగ్ టీవీ),నాగెల్లి ఆంజనేయులు (మైత్రీ ఛానల్, హెచ్ఎం టీవీ), కోశాధికారిగా నమస్తే తెలంగాణ రూరల్ రిపోర్టర్ భూమాడి శ్రీధర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా తూముల శ్రీనివాస్,గోనె విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులుగా జాప నాగరాజు, మర్రి రవి కుమార్, బొమ్మాడి విజయ్ కుమార్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని ఎన్నికల అధికారులు అనిల్ కుమార్, లక్ష్మారెడ్డితోపాటు సభ్యులు అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షుడు రాకేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రెస్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ పాలకవర్గం,సభ్యుల సహకారంతో సమస్యల పరిష్కారంకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజాప్రతినిధులు,అధికారులు,మండలంలోని అన్నీ పార్టీల నాయకులు సహకరించాలని ఆయన కోరారు.

# నూతన సంవత్సరం పేరిట ఇష్టా రాజ్యంగా వ్యవహరించరాదు

## -ప్రజలు సూచనలు నిబంధనలు పాటించాలి ఇబ్రహింపట్నం ఎస్ఐ అనిల్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (29) :** నూతన సంవత్సరం పేరిట ఇష్టారాజ్యంగా వ్యవహరిచరాదని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఎస్ ఐ అనిల్ సుచించారు. సోమవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, ఇబ్రహింపట్నం మండల ప్రజలకు ఇబ్రహింపట్నం పోలీస్ వారి తరపున ముదస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందరరేగా మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అదేశాల మేరకు ప్రజలు సుచనలు పాంటించలన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుదన్నారు.టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని డీజే లు నిషేధం వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామన్నారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు వీలయినంత త్వరగా పూర్తి కావాలని,ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటయని,న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన,ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్కూ సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠినచర్యలు తీసుకోబడు తాయని,ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోష కరమైన వాతరణంలో నిర్వహించు కోవాలని ఇబ్రహింపట్నం ఎస్ఐ ప్రజలకు సూచించారు.

## రాష్ట్రస్థాయి సంకల్ప యువ పురస్కార్

# అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 29 :** జగిత్యాల పట్టణంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యువజన అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి జనవరి 23 పురస్కరించుకొని ఘనంగా నిర్వహిస్తున్నట్టు అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువజన సంఘాలకు మహిళా సంఘాలకు రాష్ట్రస్థాయి సంకల్ప యువ పురస్కారం అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమాన్ని హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 30 సంవత్సరాల వయసుగల యువజన సంఘాలకు, మహిళా సంఘాలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. యువజన మహిళ సంఘాల ద్వారా వారు చేసిన సామాజిక సేవ రంగాలలో ప్రతిభ కలిగిన వారికి రాష్ట్రస్థాయి సంకల్ప యువ పురస్కార్ అవార్డులు ప్రధానం చేస్తున్నట్టు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు.యువజన మహిళా సంఘాలు దరఖాస్తు చేసే వారు చేసిన సామాజిక సేవా కార్యక్రమాల ఫోటోలు ప్రెస్ క్లిప్పింగులు వారికి వచ్చిన మెరిట్ సర్టిఫికెట్లు దరఖాస్తు కు జత చేసి పంపించగలరని సంకల్ప స్వఛరేద సేవా సంస్థ నుండి విజ్ఞప్తి చేశారు. యువజన మహిళ సంఘాలు సామాజిక సేవ చేసిన వివిధ రంగాలలో నైపుణ్యం గల వారి వద్ద ఉన్న ఫోటోలు ప్రెస్ క్లిప్పింగ్ మెరిట్ సర్టిఫికెట్లు ఆధారంగా మా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా రాష్ట్రస్థాయిలో సంకల్ప యువ పురస్కార్ అవార్డులు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. దరఖాస్తు చివరి జనవరి 15 సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, నైపుణ్యం గల యువజన మహిళా సంఘాలు వారి వద్ద ఉన్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన ఫోటోలు ప్రెస్ క్లిప్పింగ్ మెరిట్ సర్టిఫికెట్లు పాటు బయోడేటా దరఖాస్తు కు ఫోటో జత చేసి వారి దరఖాస్తును పోస్ట్ ద్వారా స్వీకరిస్తామన్నారు. ఈ అడ్రస్ కు వలస సుభాష్ చంద్ర బోస్ వ్యవస్థాపక అధ్యక్షులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఇంటి నెంబర్ 2-92 గ్రామం కూరెల్ల, మండలం కోహెడ, జిల్లా సిద్దిపేట, పిన్ నెంబర్ 505473 పంపించాలని, సామాజిక సేవారంగంలో ప్రతిభగల యువజన సంఘాలను మహిళా సంఘాలను కోరారు.

# క్రీడలు స్నేహబాంధవ్యానికి ప్రతీక

## -ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ -హెచ్ పిఎల్ విజేతలకు ప్రైజ్ మనీ.. ట్రోఫీ అందజేసిన ఎంఐఎం నేతలు



**చురకలు విలేకరి, కరీంనగర్ డిసెంబర్ 29 :** క్రీడలు దేహదారుడ్యానికి,మానసిక ఉల్లాసానికి, స్నేహ బాంధవ్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు.నగరంలోని హుస్సేనీ పుర వెలమ గ్రౌండ్ 32 వ డివిజన్ పరిధిలో నిర్వహించిన హుస్సేనీపుర ప్రీమియర్ లీగ్ హెచ్పిసిఎల్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ హాజరై మాట్లాడారు. రాజకీయ పరమైన సేవలు ప్రజలకు అందించడంతోపాటు ముఖ్యంగా క్రీడల నిర్వహణలో.. యువతను ప్రోత్సహించడంలో ఎంఐఎం పార్టీ ఎప్పుడు ముందుంటుందన్నారు. గెలుపొందిన విజేతలకు గులాం అహ్మద్ హుస్సేన్ తో పాటు మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ నగదు ప్రైజ్ మనీ,ట్రోఫీలను,మెడల్స్నీ అందజేశారు. సీనియర్ విభాగంలో విన్నర్ గా అఫూ ఎలెవన్, రన్నర్ గా అద్నాన్ ఎలెవన్, జూనియర్ విభాగంలో విన్నర్ గా ఇమ్రాన్ ఎలెవన్, రన్నర్ గా అఫియాన్ ఎలెవన్ నిలిచారు.ఈ క్రీడల నిర్వహణ మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, 33వ డివిజన్ ఎంఐఎం నేత అజర్ దబీర్, ప్రైజ్ మనీ ఇబ్రహీం అబ్బాస్, హసన్ అబ్బాస్ స్పాన్సర్ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్గనైజర్ సల్మాన్ టీమ్,ఎంఐఎం నాయకులు ఇబ్రహీం, అలిబాబా,జమ్మూ,నదీమ్ ఇక్బాల్, అబుజర్,యాకూబ్ పాషా,ఇబ్రహీం, రఫిక్,ఇష్తియాక్ తదితరులు పాల్గొన్నారు.



# నట్టల నివారణ మందు పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని యామపుర్ గ్రామంలో సోమవారం ఇబ్రహింపట్నం మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువైద్యాధికారి శైలజ, సర్పంచ్ కనుక నాగేష్లు నట్టల మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్క రైతు తమ గొర్రెలకు,మేకలకు నట్టల మందు వేయించాలని అవగాహన కల్పించారు. అనతరం సిబ్బంది మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర వేములవాడ గంగారాం,ఖానాపూర్ శ్రీనివాస్ గౌడ్,సిబ్బంది ప్రెమ్, యాదవసంఘం నాయకులు పెద్దకుర్మ కృష్ణయ్య, శివకుమార్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహింపట్నంలో ప్రజావాణి కార్యక్రమం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (29) :** ప్రజాసమస్యల పరిషారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని తహసీల్ కార్యలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది.ఈసందరరేగా పలుశాఖలకు చెందిన అదికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ మంగ్యనాయక్, ఎపియం ఎ శంకర్,కంప్యూటర్ అపరేటర్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మృతి



**చురకలు ప్రతినిధి,జగిత్యాల ,డిసెంబర్ 29 :** జగిత్యాల సబ్ జైల్లో సోమవారం రిమాండ్ ఖైదీ మృతి చెందాడు.సైబర్ క్రైమ్ కేసులో రిమాండ్ లో ఉన్న నిర్మల్ జిల్లాకు చెందిన కొత్వల్ కృష్ణ (43)కు గుండెపోటుతో మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.సోమవారం ఉదయం 8 గంటల సమయంలో గుండెలో నొప్పి రావడంతో జైలు సిబ్బంది అతడిని వెంటనే జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ ఖైదీ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సబ్ జైలర్ మొగిలేష్ మాట్లాడుతూ కొత్వల్ కృష్ణను నవంబర్ 3న జగిత్యాల పోలీసులు చీటింగ్ కేసులో రిమాండ్కు తరలించారని తెలిపారు. రిమాండ్ ఖైదీ కృష్ణ కు ఉదయం 7.50 గంటల సమయంలో ఛాతీలో నొప్పి ఉందని సమాచారం అందగానే వెంటనే జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించామన్నారు. ఉదయం 9:39 గంటలకు చికిత్స పొందుతూ ఖైదీ మృతి చెందినట్లు తెలిపారు.మృతుడు కృష్ణ పై పలు చోట్ల సైబర్ క్రైమ్ కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

# జిల్లా కలెక్టర్ను కలిసిన డిఎంహెచ్ఓ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,డిసెంబర్ 29 :** జిల్లా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి గా నియమితులైన డా.జి సుజాత జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు.విధుల పట్ల భాధ్యతగా ఉండాలని జిల్లా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. జి.సుజాతకు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సూచించారు.

# ఓసిలకు ప్రత్యేక జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలి

**-ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 29 :** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని ఓసి ఐకాస నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.జనవరి 11న వరంగల్ లో లక్ష మందితో నిర్వహించ తలపెట్టిన ఓసి ల సింహగర్జన సభ ఏర్పాట్లపై సోమవారం జగిత్యాల లోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జగిత్యాల జిల్లా స్థాయి ఓసి ఐకాస నాయకుల సన్నాహక సమావేశం లో రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ సామాజిక వర్గాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓసి సామాజిక సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావుతో పాటు ఐకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి, చీటి శిరీష రావు, ఐకాస నాయకులు అయిల్నేని సాగర్ రావు,మహంకాళి రాజన్న, సిరిసిల్ల శ్రీనివాస్,పుల్లూరి సత్యనారాయణ, సిరిసిల్ల రాజేందర్ శర్మ,చీటి శ్రీనివాస్‌రావులు మాట్లాడారు. జాతీయ అధ్యక్షులు రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని 5ఏళ్ల కాలపరిమితి కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు విద్యా,ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, ఈడబ్ల్యూఎస్ వారికి కేటాయించిన మిగిలి పోయిన బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి వార్షిక ఆదాయ పరిమితి 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. టెట్ రాత పరీక్ష అర్హతకు 90మార్కుల నుంచి 70మార్కులకు తగ్గించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని కోరారు. తమ డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్ళేందు కోసం జనవరి 11న సాయంత్రం 3 గంటలకు హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో లక్ష మందితో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఓసిల సింహ గర్జన భారీ బహిరంగ సభకు ఓసి లంతా రాజకీయాలకతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐకాస జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా సింహగర్జన బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాలను ఐకాస నాయకులు ఆవిష్కరించారు.ఈ సమావేశంలో నాయకులు మోతే ఉమాపతి శర్మ, వెంకటేశ్వర్ రావు,దేవరశెట్టి జనార్ధన్, బద్ధం నారాయణ రెడ్డి, మందల గోపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి,నాగిశెట్టి అపర్ణ, అయిల్నేని స్వప్న, పురుషోత్తం రావు, సందీప్ రావు, సిరిసిల్ల వేణుగోపాల్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 29 :** నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ కోసం సాయం అందించాలని కోరుతూ ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ చేసిన ఫేస్ బుక్ పోస్ట్ కు దాతలు స్పందించి 2.71 లక్షలు విరాళాలు అందించగా వాటితో 56 మంది విద్యార్థిని విద్యార్థులకు సోమవారం సైకిళ్ళను పంపిణీ చేశారు .ధర్మపురి,బీర్పూర్ మండలాల లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక టీటీడీ అతిథి గృహం లో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ హాజరై సైకిళ్ళను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాన్ని నిరుపేదలకు సాయం అందించేందుకు ఉపయోగించడం అభినందనీయమని, సైకిళ్లు తీసుకున్న విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి ఉపయోగపడేలా ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఫేస్ బుక్ పోస్టుకు స్పందించి గత పది సంవత్సరాలుగా దాతలు సహాయం అందించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. తమ పోలీసు శాఖ పక్షాన మరో ఇరువురి పేద విద్యార్థులకు సాయం అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమానికి హాజరైన దేవస్థానం ఈవో శ్రీనివాస్ తన వంతు ఒక విద్యార్థికి సైకిల్ ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ రాం నరసింహారెడ్డి, ఎస్సై మహేష్, ఎంఈఓ సీతలక్ష్మి, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇళ్లలో ప్రవేశాలకు గడువును పొడగించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 29 :** డబుల్ బెడ్రూం ఇళ్లలో ప్రవేశాలకు గడువును పొడగించాలని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎసిఎస్ రాజు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీలో డబుల్ బెడ్రూం ఇండ్లు పొందిన లబ్ధిదారులు డిసెంబర్ 31లోపు ఇళ్లలోకి చేరాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని, డిసెంబర్, జనవరి మాసాల్లో గృహ ప్రవేశాలకు మంచి రోజులు లేకపోవడంతో లబ్దిదారులు గృహప్రవేశాలు చేయడానికి ఆసక్తి చూపడం లేదని, విద్యుత్ మీటర్లు రాకపోవడంతో మరికొంత మంది లబ్దిదారులు ఇళ్లలో చేరడం లేదని, ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని డబుల్ బెడ్రూం ఇళ్లలో ప్రవేశాలకు గడువును ఫిబ్రవరి వరకు పొడగించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాశీనాథం, గంగాధర్, చిట్ల గంగాధర్, దేవరాజం, వెంకట్ రెడ్డి, కృష్ణ, శంకర్, ప్రభాకర్, ఖుర్షీద్ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 29 :** జగిత్యాల పట్టణంలోని 9వ వార్డు హౌసింగ్ బోర్డులో కోతుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో బిజెపి పట్టణ కార్యదర్శి గడ్డల లక్ష్మి హరికృష్ణ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు కాలనీలో కోతుల బెడద ఎక్కువగా ఉందని, కాలనీలో తిరుగుతున్న కోతులు జనాలపై దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలవుతున్నారని, కోతుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎంపిడిఓను సన్మానించిన నాయకులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం డిసెంబర్ (29) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సిహెచ్ గణేష్ ను ఇబ్రహింపట్నం సర్పంచ్ బద్దం గోఫి,బీఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమురి సత్యనారాయణ, ఎలేటి చిన్న రెడ్డి లు శాలువ తో సన్మానించారు. ఈకార్యక్రమంలో కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాంసుధాకర్ జన్మదిన వేడుకలు



**చురకలు విలేకరి,ధర్మపురి,డిసెంబర్ 29 :** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రాం సుధాకర్ రావు జన్మదిన వేడుకలను సోమవారం ధర్మపురి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం ధర్మపురి బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన,అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసారు.అదేవిధంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 350 రోగులను పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. కూరగాయల మార్కెట్ లో ధాం సుధాకర్ జన్మదిన సందర్భంగా అన్నదానం చేశాదు.ఈ కార్యక్రమంలో ధర్మపురి బిజెపి పట్టణ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సర్పంచులను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు





**చురకలు విలేకరి, రాయికల్,డిసెంబర్ 29 :** ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులను రాయికల్ మండల,పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్‌లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పార్టీల కతీతంగా గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు ప్రజలకు సేవలందించ చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చేసి పార్టీ బలోపేతానికి క ృషి చేయాలన్నారు.రానున్న జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్,మాజీ సర్పంచ్ తంగెళ్ల రమేష్,నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,కొడి పెల్లి ఆంజనేయులు,కడకుంట్ల నరేష్,బొమ్మ కంటి నవీన్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు స్వామి రెడ్డి,మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రాకేష్ నాయక్,జిల్లా జనరల్ సెక్రటరీ షాకీర్, రాజశేఖర్,గంగాధర్,అసెంబ్లీ జనరల్ సెక్రటరీ జలపతి,అసెంబ్లీ ఉపాధ్యక్షులు రాజీవ్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు,మండల్ యూత్ ఉపాధ్యక్షులు సాగర్,సంతోష్,సుధాకర్,శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ఎం, ప్రైవేట్ వైద్యుడిపై చర్యలు తీసుకోవాలి

### -అదనపు కలెక్టర్‌కు బాధిత కుటుంబం పిర్యాదు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 29 :** ప్రైవేట్ వైద్యుడి సలహాతో కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందినా ఫలితం లేదని, రూ 1లక్ష 40 వేలు ఆసుపత్రి బిల్లు దండుకున్నారని పెద్దపల్లి పట్టణం చందపల్లికి చెందిన బాధితులు నీలారపు సతీష్ రజిత దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. సతీష్ భార్య రజిత తెలిపిన వివరాల మేరకు పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లికి చెందిన నీలారపు సతీష్ అనే వ్యక్తికి ఈనెల 7న ఇంట్లో విద్యుత్ షాక్ రావడంతో అతని సతీమణి రజిత ఆర్ఎంపి వైద్యునికి సమాచారం అందించారు. ఆర్ఎంపి వైద్యుడు సతీష్ తన భార్య ఏఎన్ఎం శిరీషతో కలిసి నీలారపు సతీష్ ఇంటికి చేరుకొని ఏఎన్ఎం శిరీష ఇంజక్షన్ ఇచ్చారని సదరు బాధితుని భార్య రజిత పేర్కొంది. ఇంజక్షన్ ఇచ్చిన వెంటనే నీలారపు సతీష్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోగా హుటాహుటిన ఆర్ఎంపి వైద్యుడు తమకు కరీంనగర్ లో ప్రైవేటు ఆసుపత్రి ఉందని తెలుపుతూ ఆసుపత్రి కి తరలించాడని పేర్కొంది. అక్కడ మూడు రోజులు పరీక్షలు చేసి ఇంటికి పంపించారని, కానీ తన భర్త పక్షవాత ధోరణితో చెయ్యి కాలు పనిచేయకుండా వచ్చాడని సతీష్ భార్య రజిత తెలిపింది. తన భర్త పరిస్థితిని చూసిన నీలారపు రజిత గ్రామస్తులతో కలిసి ఆర్ఎంపి వైద్యుడు సతీష్ ను నిలదీయగా పోలీస్ స్టేషన్లో తనపై ఫిర్యాదు చేసి బెదిరింపులకు గురి చేశారంటూ వాపోయింది. తన భర్తకు ఇంజక్షన్ వేసి అనారోగ్య పరిస్థితికి కారణమైన ఏఎన్ఎం శిరీష, ఆర్ఎంపి వైద్యుడు సతీష్ పై వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణు, జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్‌లకు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు అందించారు .ప్రభుత్వ ఏఎన్ఎం అయి ఉండి ఇంజక్షన్ వేయడం సరికాదంటూ, ఆర్ఎంపి వైద్యుడు ఏఎన్ఎంపై తక్షణమే చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాల ని సిఐటియు యూనియన్ జిల్లా సహా య కార్యదర్శి గడ్డం జ్యోతి డిమాండ్ చేశారు.

# వాటర్ ప్లాంట్‌ను బాగుచేయించి పునఃప్రారంభించాలి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 29 :** ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీకి సంబంధించిన లక్షల ఖర్చుతో నిర్మించిన వాటర్ ప్లాంట్ మూతపడి ప్రజలు ఇబ్బంది పడుతున్నందున నూతన పంచాయతీ పాలకవర్గం పట్టించుకొని బాగుచేయించి పునఃప్రారంబించాలని గ్రామస్తులు కోరుతున్నారు,తాగునీటి కష్టాలు చూసి 2008లో అప్పటి ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయగా అట్టి నిదులతో అప్పటి నాయకులు వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేసి ప్రారంభించారు,దీంతో ఈ వాటర్ ప్లాంట్ గ్రామ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడింది.అట్టి వాటర్ ప్లాంట్ అధికారుల ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం మూలంగా పని చేయడం లేదు దీంతో గ్రామ పంచాయతీ అధికారులు చేతులు ఎత్తివేసి వాటర్ ప్లాంటును మూసి వేశారు,దీంతో గ్రామస్తులు తాగునీటి కోసం ఇబ్బందుల పాలయ్యారు, గ్రామంలో ప్రైవేటుగా 4-5 ప్రాంతాల లో వాటర్ ప్లాంట్లు ఉండడంతో అక్కడికి వెళ్లి వారు ఎంత డిమాండ్ చేస్తే అన్ని రూపాయలు చెల్లించి వాటర్ తెచ్చుకుంటున్నారు,దీంతో వాటర్ ప్లాంట్ కావాలని గ్రామస్తులు అడగడం లేదు అధికారులు దానిని



బాగు చేయించి తెరవడం లేదు.దీంతో వాటర్ ప్లాంట్ చాలాకాలంగా మూసి ఉండడంతో ప్లాంట్ యంత్రాలు పాడై శిథిలావస్థకు చేరి లక్షలు వృధా అయ్యాయి.ఇప్పటికైనా నూతన సర్పంచు ఎలగందుల నర్సింలు ఉపసర్పంచ్ బందారపు బాల్రెడ్డి పాలకవర్గం వాటర్ ప్లాంట్‌ను బాగు చేయించి పునఃహా ప్రారంబించాలని గ్రామప్రజలందరూ కోరుతున్నారు..

# కూచిపూడి నృత్యంలో... "కార్తీక" ప్రతిభ...!

### -గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో దక్కిన చోటు



**చురకలు ప్రతినిధి,కమాన్‌పూర్, డిసెంబర్ 29 :** హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 27న నిర్వహించిన కూచి పూడి నాట్య ప్రదర్శనలో కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన ఉద్దమారి శంకర్ - లావణ్య ల కుమార్తె "కార్తీక " పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించింది. కార్తీక గత కొంత కాలంగా కూచిపూడి నృత్యంలో అదుతే ప్రదర్శనలతో రాణిస్తుంది. మంచిర్యాల జిల్లా మందమర్రిలోని మోడల్ స్కూల్ లో 7 వ తరగతి చదువుతుంది. అదే మందమర్రిలోని శ్రీసాయి నాట్య కళానిలయంలో కార్తీక మూడు సంవత్సరాల గా గురువు అశ్విని ఆధ్వర్యంలో కూచిపూడి న ృత్యంలో శిక్షణ పొందుతుంది.ఈ నెల 27న హైదరాబాద్ లోని గచ్చి బౌలి స్టేడియంలో నిర్వహించిన సామూహిక కూచిపూడి నృత్య పోటీల్లో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్లో స్థానాన్ని సంపాదించింది. గిన్నిస్ బుక్ స్టానం సంపాదించడంతో పాటు, సర్టిఫికెట్ పతకాన్ని సాధించి కూచిపూడి నృత్యంలో అదుతే ప్రదర్శనతో మండలానికి వన్నె తెచ్చింది. గచ్చిబౌలి వేదికగా 7 వేల మంది చిన్నారులు ప్రదర్శించిన సామూహిక నృత్య పోటీల్లో కార్తీక ప్రతిభ చూపి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్లను సొంతం చేసుకో వడం పట్ల తల్లిదండ్రులు శంకర్ - లావణ్య లు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం, కమాన్ పూర్ మండలంలోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలియజేశారు.

# పేదలకు వస్త్రాల దానం



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 29 :** తమ తల్లిదండ్రులు పుప్పాల నారాయణ పటేల్,పుప్పాల అనసూయల వర్ధంతుల సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో వారి కుమారులు హరి అశోక్ కుమార్, పుప్పాల నర్సింగా రావు,పుప్పాల కిషోర్ కుమార్ లు 22 మంది పేదలకు వస్త్రాలు,బ్లాంకెట్లు,స్వెట్టర్ల దానం చేశారు.సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్,టీ బీసీ జేఏసీ అధ్యక్షుడు,తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జెనెరల్ హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా తమ తల్లిదండ్రుల సంస్మరణార్థం పేదలకు వస్త్ర,బ్లాంకెట్ల ,స్వెట్టర్ల దానాలు చేస్తున్నామన్నారు.

## బిల్లులు ఇప్పించాలని వినతి



**చురకలు విలేకరి, బీర్పూర్, డిసెంబర్ 29 :** మన ఊరు మన బడి పథకంలో భాగంగా పాఠశాలల్లో మరమ్మత్తులు, నూతన తరగతి గదులు నిర్మించిన బిల్లులు ఇవ్వకపోతే జనవరి 20న పాఠశాలలకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేస్తామంటూ కాంట్రాక్టర్ బీర్ పూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యా యునికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గరకుర్తి రమేష్ మాట్లాడుతూ పాఠశాలలో మన ఊరు మనబడి పథకంలో భాగంగా గత మూడు సంవత్సరాల క్రితం పాఠశాలలు మరమ్మత్తులు,తరగతి గదులు నిర్మాణం చేశామని ఇప్పటి వరకు బిల్లులు మంజూరు చేయక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జనవరి 10లోపు బిల్లులు మంజూరు చేయకపోతే జనవరి 20న పాఠశాలలకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేస్తామన్నారు.

## జగిత్యాల ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో రాజేందర్ రెడ్డి ఘన విజయం



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 29 :** జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఆదివారం స్థానిక దేవిశ్రీ గార్డెన్స్‌లో రసవత్తరంగా సాగాయి. సీనియర్ పాత్రికేయులు ఎల్లాల రాజేందర్ అధ్యక్షుడిగా,కందుకూరి శశిధర్ ప్రధాన కార్యదర్శి గా విజయాన్ని సాధించారు.ఈ సందర్భంగా తోటి పాత్రికేయుల సంక్షేమానికి మరియు సమస్యల పట్ల ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సీనియర్ పాత్రి కేయులు కోరారు.వీరిద్దరి గెలుపుపట్ల జగిత్యాల సీనియర్ పాత్రికేయులు ముక్క వేణుగోపాల్, సిటికేబుల్ అధినేత టి.వి. సూర్యం, మహమ్మద్ ఇమ్రాన్, బండ స్వామి,కళాశ్రీ గుండేటి రాజు,గోపి కృష్ణారావు, రాజు కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## డా. కొండ శ్రీధర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకుడు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 29 :** పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కొండ శ్రీధర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు, అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి డాక్టర్ శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో డాక్టర్ కొండ శ్రీధర్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత పదవులను అధిరోహిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ,తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు బాధ్యతగా మరింత శ్రమిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది,విజ్జన్న యువసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొని డాక్టర్ శ్రీధర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి వల్ల పేదలకు లబ్ధి చేకూరుతుంది

**-హెల్ప్ డెస్క్ ద్వారా ఎంతో మందికి సహాయం అందిస్తుస్తున్నాం**

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 29 :** ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన వారిని ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో సోమవారం చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక అయ్యిందని గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో మందిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని ఇప్పటికి దాదాపు ఐదు వందలకు పైగా కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు .ఇదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో లేదా సుడా కార్యాలయంలో బాధితులు సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు.చెక్కులు పొందిన వారు పాకాల జ్యోతి,వరాల స్వామి, మహమ్మద్ యాకుబ్, జేరిపోతుల నర్సింగం,లింగంపల్లి పుణ్యవతి, మహమ్మద్ షెఫీ,చర్ల రజిత,దారం స్రవంతి,షైరిన్,ఐలయ్య,సుధాకర్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,శబానా మహమ్మద్,సయ్యద్ ఖలీల్,మాసూమ్ ఖాన్,ముల్కలా యోనా,జాఫర్,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డికి ప్రోటో కాల్ పోస్ట్ ఇవ్వాలి

**-తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గాంధీభవన్ ఇన్చార్జి కుమార్ రావును కలిసి వినతి పత్రం ఇచ్చిన సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 29 :** సిరిసిల్ల శాసన సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నారని ఆయనకు ఫోటోకాల్ పోస్ట్ ఇవ్వాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ను కలవడానికి సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం గాంధీభవన్‌కు వచ్చారు.ఆ సమయంలో ఆయన లేకపోవడం నిజామాబాద్ జిల్లాకు వెళ్లిపోగా గాంధీభవన్ ఇన్చార్జ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కుమార్రావును కలిసి ఫోటో కాల్ పోస్టు ఇవ్వాలని వారు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మహేష్ గౌడు చెరవాణిలో గాంధీభవన్లో ఉన్న తనను కలవడానికి వచ్చిన సిరిసిల్ల శాసన సభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడుతూ కేకే మహేందర్ రెడ్డి కి ప్రోటో కాల్ పోస్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇన్చార్జి నటరాజన్ గారితో మాట్లాడి ఇప్పిస్తా మని సుమఖత వ్యక్తం చేశారు. గాంధీ భవన్ ఎదుట సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గంలోని తంగళ్ళపల్లి,సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట ముస్తాబాద్ వీర్నపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్‌లు వైస్ చైర్మన్లు పాలకవర్గ సభ్యులు నూతనంగా ఎన్నికైన సర్పంచు లు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలలో పనిచేస్తున్న నాయకులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎఎంసి అధ్యక్షురాలు స్వరూప రెడ్డి, తంగళ్ళపల్లి, ముస్తాబాద్ గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టోనీ,యేళ్ళ బాల్రెడ్డి హామీద్ లు గాంధీభవన్ ఎదుట మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో అధికారంలో ఉన్న లేకపోయినా పనిచేస్తున్నామని సిరిసిల్ల ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు కేటీఆర్ పై పోటీ చేసే సత్తా కలిగిన నాయకుడు కేకే మహేందర్‌రెడ్డి అని అతనికి ప్రోటోకాల్ పోస్ట్ ఇచ్చినట్లయితే కేకే మహేందర్ రెడ్డిని సిరిసిల్ల నియోజకవర్గం నుండి 30వేల మెజార్టీతో గెలిపిస్తామని కేటీఆర్ ను చిత్తు చిత్తుగా ఓడిస్తామని వారు ప్రకటించారు.కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గంలో మరింత బలపడాలంటే కేకే మహేందర్ రెడ్డికి ఫోటో కాల్ పోస్టు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు,సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ పరిధిలో కేటీఆర్ అధికార బలంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల స్థాయి నాయకులపై పోలీసులతో అనేక అక్రమ కేసులు బనాయించారని గత పది సంవత్సరాలుగా ఆ కేసుల విషయంలో కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా నష్టపోతున్నామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ గౌడు, తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసులపై న్యాయ సలహా తీసుకొని కొట్టి వేయించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ రెడ్డి,ఏ ఏం సి చైర్మన్ షేక్ సాభేరా బేగం, రామ్ రెడ్డి, భూక్య రామ్ రెడ్డి,మాజీ చైర్మన్ రాజిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, మిర్యాలకర్ శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దొమ్మాటి నరసయ్య ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి భూత శ్రీనివాస్ గౌడ్,ఎఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి,పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి కదిరే శ్రీనివాస్ గౌడ్,ఏఎంసీ పాలకవర్గం నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు ఉప సర్పంచులు వార్డు సభ్యులు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గంలో నుంచి సుమారు 400 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-146 దరఖాస్తుల రాక**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపెట డిసెంబర్ 29 :** ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీక ృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈట సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 146 వచ్చాయి.రెవెన్యూ శాఖకు సంబంధించి 69, జిల్లా పంచాయతీ అధికారి, గ ృహ నిర్మాణ శాఖకు 13 చొప్పున, ఉపాధి కల్పన అధికారికి 9, ఎండీ సెస్ 8, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 4 చొప్పున, జీజీహెచ్ సూపరింటెండెంట్, డీసీఎస్ఓ డీఈఓ, నీటి పారుదల శాఖకు 2 చొప్పున,సీపీఓ, డీఏఓ, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, ఎంపీడీఓ ముస్తాబాద్, వేములవాడ, ఎల్లారెడ్డిపేట, డీఆర్డీఓ, డీఎస్ సీడీఓ, డీటీఓ, డీవైఎస్ఓ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ, జడ్పీ ఆఫీస్, ఎస్డీసీకి ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన ఇన్చార్జి ఎల్ ఐ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 29 :** కమాన్ పూర్ మండలం రొంపిగుంట సబ్ స్టేషన్ ఎన్ పి డి సి ఎల్ ఇన్చార్జి లైన్ ఇన్స్పెక్టర్ గా కాసుల రవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.రొంపి కుంట లైన్ ఇనస్పెక్టర్‌గా పని చేసిన కృష్ణ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొందుతూ కమాన్‌పూర్ సబ్టేషన్ కు బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో ముత్తారం లైన్మెన్‌గా పనిచేస్తున్న కాసుల రవి కి పదోన్నతి కల్పిస్తూ మంథనిఏడి ప్రభాకర్ రొంపి కుంట ఇన్చార్జి లైన్ స్పెక్టర్‌గా బదిలీ చేశారు.దీంతో ఆయన సోమవారం ఏఈ అశోక్ కుమార్కు ఉత్తర్వులను అందజేసి బాధ్యతలను స్వీకరించారు.బదిలీపై వచ్చిన రవికి ఎల్ ఐ సత్యనారాయణ రావు,ఎల్ఎంలో కలవేన ఓదెలు గురుముట్ల శ్రీధర్ ఎఎల్ఎం పాడియా ధర్మ సింగ్ అన్యాన్ తిరుపతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గుండారం సమ్మక్క సారలమ్మ కమిటీ ఏర్పాటు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 29 :** కమాన్‌పూర్ మండలంలోని గుండారం గ్రామంలో జనవరి 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే శ్రీ సమ్మక్క సారమ్మ జాతరకు కమిటీని సోమవారం గ్రామ ప్రజల సమక్షంలో నియమించుకున్నారు.ఇందులో గౌరవ అధ్యక్షులుగా సర్పంచ్ జంగిలి పోచారం, ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్ లను నియమించుకున్నారు,వీరితోపాటు చైర్మన్గా పిడుగు శంకర్ వైస్ చైర్మన్ గా జంగిలి కనకయ్య, ప్రధాన కార్యదర్శులుగా బోయిని బాలకృష్ణ,ఇరువురాళ్ల ప్రతాప్,అడవాల చంద్రయ్య,సలహాదారులుగా పిడుగు నరసయ్య హరిష ఎల్లయ్య గుండ నరసయ్య దండే కనుక రత్నం , గోస్కుల కుమార్,ఆకుల రాజేశం పిడుగు గట్టయ్య,గాదె సదయ్య, కోశాధి కారులుగా గరిగంటి రాజేష్,పిల్లి చంద్రయ్య,తంగెనపల్లి నరేష్, ప్రచార కార్యదర్శిలుగా అవునూరి రాయలింగు, ముకుంద శ్రవణ్ వడ్లకొండ అభిరామ్ లను నియమించుకున్నారు. మొదటిరోజు సమ్మక్క సారలమ్మ ల గద్దెల వద్ద కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.

# జిఎంను సన్మానించిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 29 :** సింగరేణి సంస్థ ఆర్జీ 3జీఎం సుధాకర్ రావును ఎస్సీ ఎస్టీ సింగరేణి ఉద్యోగస్తులు ఘనంగా సన్మానించారు. పదవి విరమణ పొందుతున్న సుధాకర్ రావును ఆర్జీ 3 ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి జనరల్ సెక్రెటరీ గడిపల్లి మహేష్ కేంద్ర కమిటీ సభ్యులు ఇరుగు రాళ్ల శ్రీనివాస్ ఎస్సీ సీనియర్ నాయకుడు కనుకుంట్ల బానే ఎస్ ఎన్ పి సి జమేధర్ మనీష్ తోపాటు మొగిలి రవి వంగపండ్ల సుమన్ ఎం శంకర్ దయాల్ శర్మ నక్క రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్‌ల మరమ్మతు చేయండి

**- ప్రజావాణిలో మున్సిపల్ కమీషనర్ గారికి కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ వినతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 29 :** కరీంనగర్ నగర పలక సంస్త పరిదిలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లను మరమత్తు చేయాలనీ సోమవారం ప్రజావాణి లో నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ గారికి అని కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ వినతి పత్రం అందచేసారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్‌ల నిర్వహణ బాధ్యత కాంట్రాక్టర్ దా లేక నగరపాలక సంస్థ దా పేర్కొన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 3.60కోట్లతో నగరంలో పలుచోట్ల యుద్ధ ప్రాతిపాదికన 30 జిమ్ములు ఏర్పాటు చేసారని ఒక్కో ఓపెన్ జిమ్‌కు 12లక్షల వ్యయంతో ఏర్పాటుచేసి వాటి నిర్వహణ మాత్రం గాలికి వదిలేశారని మండిపడ్డారు. చలికాలం కావడంతో ఎక్కడ చూసినా ఓపెన్ జిమ్‌లు కిటకిటలాడుతున్నాయని వ్యాయామం చేసే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని...తీరా ఓపెన్ జిమ్ముల వద్ద పరికరాలు చెడిపోయి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే ఓపెన్ జిమ్ లు చెడిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎన్నిసార్లు నగరపాలక సంస్థ అధికారులకు నిర్వహణ విషయం తెలియజేసిన పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. ఓపెన్ జిమ్‌లు గత పాలక వర్గం నగర ప్రజల ఆరోగ్యం కోసం పెట్టారా...కమిషన్ల కోసం పెట్టారా అర్థం కావడం లేదని పేర్కొన్నారు.

# ఆర్జి త్రీ జిఎంను సన్మానించిన ఏఎంసీ చైర్మన్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 29 :** రామగిరి మండలం సెంటినరీ కాలనీ ఆర్జీ 3 జిఎం కార్యాలయంలో జిఎం సుధాకర్ రావు దంపతులను కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు సన్మానించారు .సోమవారం రామగుండం-3 ఏరియా లోని సి.హెచ్.పి ఆవరణ ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 31న ఉద్యోగ విరమణ పొందనున్న రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకర్ రావుఇతర అధికారులు,కార్మిక సంఘాల నాయకులు, అన్ని విభాగాల ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి చేయడం ఎంత ముఖ్యమో దానిని రవాణా చేయడం అంతకంటే ముఖ్యమని, ఉద్యోగులందరూ మంచి క్రమ శిక్షణ,మంచి నైపుణ్యం కలిగిన వారని,అందరు కలిసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన బొగ్గు రవాణా లక్ష్యాలను భద్రతతో సాధించు కోవాలని,సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి




కృషి చేయాలని అన్నారు. నాకు ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియ జేశారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, ఆర్ జి త్రీ ఐ ఎన్ టి సి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు, ఎస్టేట్ అధికారి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**-పి ఆర్ టీ యూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రావులకార్ వెంకటేష్**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 29 :** రాష్ట్ర ప్రభుత్వం వద్ద సుదీరఠ కాలంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పి ఆర్ టీ యూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రావులకార్ వెంకటేష్ డిమాండ్ చేసారు. సోమవారం అయన విలేకరులతో మాట్లాడుతూ..ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి వెంటనే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయాలన్నారు. ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలని, కామన్ సర్వీస్ రూల్స్ ద్వారా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వాలని,2010కి ముందు నియామక మైన ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేసారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,పదివేల సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులుగా, స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ కల్పించాలన్నారు. ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే ప్రభుత్వం చెల్లించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో వారంతా మానసికంగా ఆందోళన చెందుతున్నారని, ఆర్థికంగానూ నష్టపోతున్నారని, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫలితాలు రావాలంటే.. ఉద్యోగుల సహకారం ఎంతో ముఖ్యమన్న విషయాన్ని మరవొద్దన్నారు. వేలకోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి తమ సమస్యలు పెద్దవి కావని,మనసుంటే మార్గముంటుందన్నట్లుగా ప్రభుత్వం తలుచుకుంటే ప్రభుత్వం తలుచుకుంటే జాప్యం లేకుండా అమలు చేయొచ్చని, ఇది ఉద్యోగుల హక్కు అన్న విషయం కూడా ప్రభుత్వం గుర్తించాలన్నారు.

# 'ప్రజావాణి' దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 29 :** ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్ .. అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు ఇతర ఉన్నతాధికారులతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 379 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 74, హౌసింగ్ శాఖకు సంబంధించి 67 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాయికల్ సొసైటీకి ఉత్తమ సేవ పురస్కారం అవార్డు




**చురకలు విలేకరి,రాయికల్,డిసెంబర్ 29 :** అంతర్జాతీయ సహకార వారోత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాబార్డ్ ఆధ్వర్యంలో అందించిన అవార్డుల్లో రాయికల్ ప్రాథమిక సహకార సంఘం ఉత్తమ సేవ పురస్కార అవార్డు 2025 కు ఎంపికైంది. సోమవారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతులమీదుగా రాయికల్ సింగిల్ విండో సీఈవో రవి అవార్డును అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యుత్తమ సేవ అందించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంగా రాయికల్ సహకార సంఘం ఈ అవార్డును పొందినట్లు తెలిపారు. ఈ సందరరేగా రాయికల్ ప్రాథమిక సహకార సంఘం ఉత్తమ సేవ పురస్కారం అవార్డు అందుకోవడం పట్ల మాజీ సింగిల్ విండో చైర్మన్ లు,ప్రజా ప్రతినిధులు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## నట్టల నివారణతో పశువుల ఆరోగ్యంలో మెరుగుదల

**-జిల్లా పశుసంవర్ధక శాఖధికారి డా. బి. ప్రకాష్**



**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 29 :** గ్రామీణ ప్రాంతాల్లో పశువులను వేధించే నట్టల సమస్యకు సమర్థవంతమైన నివారణ చర్యలు చేపట్టడం వల్ల పశువుల ఆరోగ్యంలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తుందని జిల్లా పశు సంవర్ధక శాఖధికారి డా. బి.ప్రకాష్ అన్నారు. సోమవారం రాయికల్ మండలం లోని అల్లిపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గొర్రెలు,మేకల్లో నట్టల నివారణ (డీవర్మింగ్) మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నట్టల కారణంగా పశువులు బలహీనపడడం, పాల ఉత్పత్తి తగ్గడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. ఈ నేపథ్యంలో రైతులకు అవగాహన కల్పిస్తూ, నట్టల నివారణ మందులు పిచికారీ చేయడం, శుభ్రత పాటించడం వంటి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్,పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ రెడ్డి,ఉపసర్పంచ్ వినయ్,సిబ్బంది శివ కుమార్,అహ్మద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఇప్పించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 29 :** జగిత్యాల పట్టణం లోని టిఆర్ నగర్ లో గల ప్రభుత్వ పాఠశాలలో గత మూడేళ్ల క్రితం నిర్మిచిన అదనపు తరగతి గదులు, మరమ్మత్తుల పనులు పూర్తి అయిన ఇప్పటికి బిల్లులు మంజూరు కాలేదని,వెంటనే బిల్లులు మంజూరు చేయించాలని కోరుతూ సోమవారం కాంట్రాక్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ మాట్లాడుతూ మూడేళ్ల క్రితం మన ఊరు మన బడి పథకంలో భాగంగా టిఆర్ నగర్ లో గల ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదులు, మరమ్మత్తుల పనులు చేపట్టామని, ఇప్పటికి బిల్లులు మంజూరు కాలేదని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు అయ్యేలా చూడాలని, లేని పక్షంలో జనవరి 20న పాఠశాలకు తాళం వేసి నిరసన తెలుపుతామన్నారు.

# నేడు వైకుంఠ ఏకాదశి.. ముస్తాబైన ధర్మపురి

రామ కిష్టయ్య సంగన భట్ల...9440595494

ధర్మపురి క్షేత్రంలో, వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి ఉత్స వాలకు మంగళ వారం నిర్వహించేందుకై అన్ని ఏర్పాటు పూర్తి చేశారు.సంప్రదాయ రీతిలో నిర్వహించే ఈ ఉత్సవ వేడుకల కై వైకుంఠ ద్వార దర్శదార్థం అధిక సంఖ్యలో భక్తులు రానున్నందున దేవాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ముస్తాబు చేశారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్,జక్కు రవీందర్ నేతృత్వంలోని ధర్మ కర్తల మార్గదర్శ కత్వంలో, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, అర్చకులు నంబి శ్రీనివాసా చార్య, నేరెళ్ల శ్రీనివాసా చార్య, అర్చకులు,సిబ్బంది సహకారంతో ఏర్పాటు గావించారు. మంగళ వారం ప్రాతః కాలంలో 2.30 గంటల నుండి లక్ష్మి సమేత యోగానంద,ఉగ్ర నారసింహ,శ్రీవెంకటేశ్వర ప్రధానాల యాలలో క్షీరాభిషేకం,నివేదన, 4 గంటలకు వైకుంఠ ద్వారం వద్ద పుష్ప వేదిక పై స్థానిక దైవాలను ఆసీసుల గావించి, ప్రత్యేక పూజలు, నివేదనలు, సహస్రనామార్చనలు, పుష్పవేదికపై ప్రత్యేక పూజలు,సప్త హారతుల సమర్పణ, మంత్రపుష్పం,వేదఘోష, మహదాశీర్ వచనాలు, ప్రాతఃకాలమున 5 గంటలకు మంగళ వాద్యాల మధ్య ధర్మపురి శ్రీ మఠాధిపతి పరమహంస పరివ్రాజకా చార్య శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీస్వామిచే వైకుంఠ ద్వార దర్శన పూజ, ద్వారం తెరవడం, 8గంటలకు ఉత్సవ మూర్తుల సేవల ఉరేగింపు కార్యక్రమాల నిర్వహణకై విశేష ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ఏకాదశి నాడు ఔత్సాహిక భక్తులు తమ గోత్రనామాదు లతో స్వామి వారి ప్రత్యేక పూజలలో పాల్గొనే వారు. 2516 రూపాయలు చెల్లించినచో. భక్తులకు క్షీరాభిషేకం, వైకుంఠ ద్వార





విశేష పూజ, కళ్యాణ జరిపించి స్వామి శేష శేష వస్త్రము ప్రసాదాలు ఇవ్వడం జరుగుతుందని,1516 చెల్లిస్తే అభిషేకం విశేష పూజ, కళ్యాణం,1116 చెల్లిస్తే క్షీరాభిషేకం, విశేష పూజ.కళ్యాణం, 516 చెల్లిస్తే క్షీరాభిషేకం,విశేష పూజలు జరిపిస్తామని,స్వయంగా పాల్గొ నజాలని భక్తులకు పోస్టుల ప్రసాదం పంపటమ తుందని ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం సంగీత విభావరి నిర్వహి స్తున్నట్లు వివరించారు.

**పరమ పవిత్రం.. వైకుంఠ ఏకాదశి పర్వ దినం**

ప్రతి మాసమందలి ఏకాదశులు ఎంతో పవిత్రమై గృహస్తులకు బ్రహ్మచారులకు,నిత్యాగ్ని హెూత్రులకు నైమిత్తిక కర్మగా,ఉప వాసాద్యాచరణను విధించ బడినది.ఇట్టి ఏకాదశి విష్ణు మూర్తికి అత్యంత ప్రీతికర మైనది కావునే ఏకాదకి హరి వాసరముగా కొనియాడ బడుతున్నది.అందు దనుర్మాసంలో వచ్చే శుక్ల పక్ష ఏకాదశి వైకుంఠ ఏకాదశిగా పిలువ బడు తున్నది.ముక్కోటి దేవతల బాధలను నివారించినందున 'ముక్కోటి ఏకాదశి గాను, వైకుంఠ దర్శనము కలిగించునది కనుక వైకుంఠ ఏకాదశిగాను, భగవద్దర్శనము చేయు పవిత్ర దినమున శ్రీలక్ష్మీ నరసింహ దేవస్థాన ఉత్తర ద్వారంవద్ద సూర్యోదయానికి పూర్వమే స్వామి దర్శనం చేసికోవడం క్షేత్రంలో అనాదిగా ఆదరిస్తున్న సత్సాంప్రదాయం.

**వైభవంగా ధనుర్మాసోత్సవ వేడుకలు ప్రారంభం**

శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవ వేడుకలు,వైభవంగా జరుగుతున్నాయి. సూర్యుడు ధనుర్రాశిలో ప్రవేశించిన సందర్భంగా సాంప్రదాయ ఆచరణ ప్రకారం శ్రీనృసింహ దేవస్థానంలోని ప్రధానాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మి సమేత నరసింహ,శ్రీవేంకటేశ్వర, వేణుగోపాల ఆలయాలలో షోడ శోపచార పూజలు గావించారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్ మార్గదర్శ కత్వంలో,ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ శర్మ,ఆలయాల అర్చకులు శ్రీనివాసా చార్య,రమణాచార్య,విజయ్, సంతోష్ కుమార్,అశ్విన్,మధు సూదనాచార్య,మూర్తి,అర్చక పౌరోహి తులు దేవాలయాలలో ధనుర్యాసోత్సవ పూజలను నిర్వహించారు.పాశురాన్ని అర్చకులు ప్రవరించారు.

**ధర్మపురి గోదావరికి భక్తజన వీరాజనాలు**

ప్రాచీన పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రం సోమవారం భక్త జన సంద్రమైంది.ఇటీవలి కాలంలో వచ్చే షష్టి వారాలలో గోదావరి స్నానాలకై భక్తులు ఏటా రావడం పరిపాటియైన క్రమంలో సుదూర ప్రాంతాలకు చెందిన భక్తులు గోదావరీ నదీస్నానాలకై బస్సులు,ప్రైవేటు వాహనాలలో తరలి వచ్చారు.ఉదయాత్పూర్వంనుండే పిల్లాపాపలతో మహా సంకల్ప పూజలొనరించి,గోదావరి మాతను ఆర్పించారు.మహిళలు వాయినాలను సమర్పించు కున్నారు.మహా సంకల్పాలు,దాన ధర్మాలు ఆచరించి, భక్తులు సనాతన ఆచారంలో భాగంగా గోదావరి తీరంలో, మొక్కులు తీర్చుకు న్నారు. వంటలు చేసుకుని మాతకు నైవేద్యాలు సమర్పించి భుజించారు.

**సీతారామాలయంలో ధనుర్మాసోత్సవ వేడుకలు**

సీతారామాలయంలో ధనుర్మాస వేడుకలు ఘనంగా నిర్వహించారు. పావనియైన గోదావరి తీరాన వెలసిన క్షేత్రంలోని అతి ప్రాచీన రామాలయం లో ధనుర్మాస ఉత్సవాలను ఏటా ఘనం గా నిర్వహిస్తున్న క్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ అధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు గావించారు.వంశ పారం పర్యంగా ఆర్చకులు,జ్యోతిష్యులు, దివంగత తాడూరి శివరామయ్య ప్రారంభించి,రాష్ట్రేతర ప్రాంతాలలో పురాణ ప్రవచనాలతో 'శిష్య సాంప్ర దాయాన్ని కలిగిన తాడూరి బాలకృష్ణ శాస్త్రి కొనసాగించిన ఉత్సవాలను ఏతా ఘనంగా సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించడం ఆలయ అనవాయితి. అర్చకులు రఘునాథ శర్మ,బలరామ శర్మ,మోహనశర్మ,విశ్వనాధ శర్మ ఉషఃకాల ధనుర్మాన ప్రత్యేక పూజాదుల ను నిర్వహించారు.

**ఆకట్టుకున్న తిరుప్పావై ప్రవచనం**

దేవస్థాన ఉప ప్రధాన అర్చకులు, సంస్కృత ఆంధ్ర భాషా పండితులు నేరెళ్ళ శ్రీనివాసా చార్య నెల రోజుల పాటు ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న ధనుర్మాసోత్సవాల సందర్భంగా ధార్మిక కార్యక్రమంలో తిరుప్పావై సంబంధిత పాశురం గురించి వివరించారు.

# అందుబాటు ధరల్లో ఇసుకను అందించాలి

**-మంత్రి వివేక్ వెంకటస్వామికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 29 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి ఇసుక బజార్ ద్వారా అందుబాటు ధరల్లో ఇసుకను అందించాలని కోరుతూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి సోమవారం రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి లేఖ రాశారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి ఇసుక వనరులు నదులు,వాగులు అందుబాటులో లేకపోవడంతో,దూర ప్రాంతాల నుండి ఇసుక తరలింపులో సమస్యలు ఎదురవు తున్నాయని, జిల్లా కేంద్రంలో ఇసుక విక్రయ కేంద్రాన్ని సెప్టెంబర్ 10న ఏర్పాటు చేశారని, ఇసుక విక్రయ కేంద్రంలో ఇందిరమ్మ గృహ లబ్ది దారులకు ఎంటి రూ.1200 అమలు చేస్తున్నారని, ట్రాక్టర్ లో 4 మెట్రిక్ టన్నుల 6 వేల నుండి 6500 వరకు అవుతుండటంతో వినియోగదారులకు పై భారం పడుతుందని, ఇసుక విక్రయ కేంద్రం నిర్వహణతో ఆశించిన సౌకర్యాలు అందించకలేకపోతున్నారని, నదుల నుండి అక్రమ ఇసుక రవాణాను ఆరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం అభినందనీయమని, ఇసుక విక్రయ కేంద్రంలో సాధారణ నిర్మాణానికి సంబంధించి ఎంటికి రూ.1400 నుండి రూ.1200కు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి వివేక్ వెంకటస్వామికి రాసిన లేఖలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీలో

# స్మశాన వాటిక నిర్మించండి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ డిసెంబర్ 29 :** కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ అలుగు నూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ ఏర్పడి దాదాపు 30 సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇక్కడి ప్రాంతంలో చనిపోయిన వ్యక్తుల అంతిమ దహన సంస్కారాలు చేపట్టడానికి స్మశాన వాటిక లేని దయనీయ పరిస్థితి ఉందని,వెంటనే స్మశానవాటిక నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రోజున శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చిందం నరసయ్య,బొంతల కళ్యాణ్ చంద్రలు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.అలాగే మున్సిపల్ కమిషనర్, ఎస్సారెస్పీ ఎస్ఈ,ఈ.ఈ,మాన కొండూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో వినతి పత్రం సమర్పించారు.ముఖ్యంగా శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఎవరైనా చని పోతే దహన సంస్కారాలు చేపట్టడానికి స్మశాన వాటిక విషయంలో అనేక ఇబ్బందులు పడుతున్నామని,సమస్య పరిష్కారం కోసం10 సంవత్సరాలగా ప్రజా ప్రతినిధులకు,అదికారులకు మొర పెట్టుకొని,అనేక విజ్ఞప్తులు చేసిన పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత 30ఏళ్లుగా తమ కాలనీలో చనిపోయిన వారి దహన సంస్కారాలను మా ఏరియాకు సమీపంలో ఉండే ఎల్ఎండి కాకతీయ కాలువ ఒడ్డున నిర్వహిస్తున్నామనీ,ముఖ్యంగా స్మశాన వాటికగా తాము ఉపయోగిస్తున్న ఇక్కడి ప్రాంతానికి నేటికీ సరైన వసతులు, సదుపాయాలులేని కారణంగా అంతిమ దహన సంస్కారాలు చేపట్టే విషయంలో చనిపోయిన వ్యక్తుల బాధిత కుటుంబాలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు.తమ శ్మశాన వాటికకు సమీపంలోనే కాకతీయ కాల్వ ఒడ్డు పక్కనే ఇతర మతాలకు సంబంధించిన స్మశాన వాటికలు,ఈద్గా కూడా ఉన్నాయని పేర్కొన్నారు.దహన సంస్కారాల కోసం తామ కాలనీ ప్రజలుకాకతీయ కాలువ ఒడ్డున వినియోగిస్తున్న స్థలాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధిచేసి, అవసరమైన సదుపాయాలు కల్పించాలని, స్మశాన వాటికకు అవసరమైనంత స్థలాన్ని కేటాయించాలని వారు ఈ సందర్భంగా కోరారు.అలాగేకాల్వ పరిసర ప్రాంతాల లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు,స్థానికంగా నివాసముండే ప్రజలకు,మూడు మతాల (హిందూ, ముస్లిం,క్రిస్టియన్స్)లఅంతిమ దహన సంస్కారాలకు వినియోగిస్తున్న కాకతీయ కాలవ కట్ట రహదారిని అభివృద్ధి చేయ డానికి చర్యలు తీసుకొని,కట్ట పరిసర ప్రాంతాల్లో చెత్త చెదారం వేయకుండా చర్యలు తీసుకోగలరని ఈ సందర్భంగా వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# గ్రామీణ ప్రతిభ వెలికి తీసేందుకే క్రికెట్ పోటీలు

**-మంత్రి వివేక్ వెంకటస్వామి**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 29 :** తెలంగాణ రాష్ట్రంలో క్రికెట్‌ను కేవలం పట్టణాలకే పరిమితం చేయకుండా గ్రామీణ ప్రాంతాల వరకూ విస్తరించాలనే ద ృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని కార్మిక మరియు శాఖ మంత్రివర్యులు డా. వివేక్ వెంకటస్వామి అన్నారు.హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో విశాఖ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కాకా వెంకటస్వామి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ – సెకండ్ ఫేజ్ లీగ్ను తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలిసి మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,




తాను గతంలో క్రికెట్ సంస్థ అధ్యక్షుడి గా ఉన్న సమయంలోనే తెలంగాణ క్రికెట్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని గుర్తు చేశారు. యువ ఆటగాళ్లకు అవకాశాలు కల్పించేందుకు అప్పట్లో టీ–ట్వెంటీ టోర్నమెంట్లను నిర్వహించామని తెలిపారు.అప్పట్లో కేవలం హైదరాబాద్,రంగారెడ్డి ప్రాం తాల జట్లకే విజయాలు సాధ్యమవు తాయని భావించినప్పటికీ, ఆదిలాబాద్ వంటి జిల్లాల నుంచి కూడా జట్లు గెలుపొందడం గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన ప్రతిభ ఉందని నిరూపిం చిందన్నారు.గ్రామాలు, మండలాలు, జిల్లాల్లో ఉన్న ప్రతిభ వెలుగులోకి రావాలంటే సరైన వేదిక అవసరమని మంత్రి స్పష్టం చేశారు. అందుకే ఈ టోర్నమెంట్‌ను టర్ఫ్‌వికెట్లపై నిర్వహి స్తున్నామని, టర్ఫ్ వికెట్లపై ఆడడం వల్ల ఆటగాళ్లకు పిచ్ అవగాహన, షాట్ సెలెక్షన్‌తో పాటు ప్రొఫెషనల్ క్రికెట్‌కు అవసరమైన నైపుణ్యాలు మెరుగుపడ తాయని తెలిపారు.ఈ టోర్నమెంట్‌లో మంచి ప్రదర్శన చేసిన ఆటగాళ్లకు భవిష్యత్తులో ఫీడర్ లెవెల్ ద్వారా మెరుగైన అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. ఇకపై టోర్నమెంట్లలో జట్ల ఎంపిక సమయంలో ప్రతి జిల్లా నుంచి కనీసం ఇద్దరు ఆటగాళ్లను తప్పనిసరిగా ఎంపిక చేయాలనే నిబంధన తీసుకురావాలని అపెక్స్ కౌన్సిల్‌లో ప్రతిపాదన ఉంద న్నారు.ఈ ప్రతిపాదన ఏజీఎమ్‌లో ఆమోదం పొందితే జిల్లా స్థాయి క్రికెటర్ల కు పెద్ద ఎత్తున అవకాశాలు లభిస్తా యని,ఇది యువ ఆటగాళ్లకు గొప్ప ప్రోత్సాహంగా నిలుస్తుందని పేర్కొన్నారు .తెలంగాణ క్రికెట్ భవిష్యత్తు గ్రామీణ ప్రాంతాల ప్రతిభపైనే ఆధారపడి ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.